సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 09, జనవరి 2025 పేజీలు - 8


# సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు 270 ఎకరాల స్థలం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు 270 ఎకరాల స్థలాన్ని గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కు తెలిపారు. రాష్ట్రంలో మహిళలం దరినీ మహాలక్ష్మిలుగా తీర్చిదిద్దేందుకు, వారికి ఆర్థిక సాధికారతను కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాల ద్వారా ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రాష్ట్రం లోని స్వయం సహాయక మహిళా సంఘాలకు సుమారు 1000 మెగావాట్ల సోలార్ పవర్ విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం గత నవంబర్లో ఇంధన, గ్రామీణాభివృద్ధి శాఖలు ఎంఓయు సైతం చేసుకున్నాయి. ఇందులో భాగంగా ఒక్కో మెగావాట్‌కు 4 ఎకరాల చొప్పున ప్రతి జిల్లాలో కనీసం 100 నుండి 150 ఎకరాలకు తగ్గకుండా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఇదివరకే ఆదేశించింది. ఇందులో భాగంగా ఈ విషయమై బుధ వారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖా, రాష్ట్ర సీనియర్ అధికారులతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అటవీ, ట్రాన్స్కో, తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాల వారీగా గుర్తించిన మిగతా 2లో





# కేటీఆర్‌కు ఈ రేసింగ్ ముఖ్యం

### రైతన్నలను ఆదుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యం

### తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ సహకార సమాఖ్య లిమిటెడ్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి



వివరాలు 2లో

# మహాశివ రాత్రి బ్రహ్మోత్సవముల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని మేళ్లచెర్వు మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవముల ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో, పరిశ్రమల అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశం నందు వివిధశాఖల వారీగా సమీక్ష నిర్వహించి జాతరకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా జరుగుటకు అవసరమైన పనులకు అంచనాలు వేసి సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆలయ ఈవో జి.కొండారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులతో కలసి కలెక్టర్‌కు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,తహసీల్దార్ జ్యోతి,కోదాడ రూరల్ సిఐ రజిత,ఎస్ఐ పరమేష్, గ్రామపెద్దలు కాకునూరి భాస్కర్‌రెడ్డి,శాగంరెడ్డి గోవిందరెడ్డి,కొట్టె సైదేశ్వరరావు, శెట్టి రామచందర్‌రావు, కమతం శ్రీనివాసరావు, కర్నాటి సత్యనారాయణరెడ్డి, ఓరుగంటి నరసింహారావు, సుంకరబోయిన చందర్‌రావు, పసుపులేటి శంభయ్య,పందిరి నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు, భావన వెంకటేశ్వరరావు,ఆలయ సిబ్బంది కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా డ్రైవ్ మోడ్‌లో పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో

ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా డ్రైవ్ మోడ్‌లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, కేతేప ల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి ఫైళ్లను, ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు. సక్సేషన్, మ్యుటేషన్లను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని, ఎక్కువ రోజులు పెండింగ్‌లో లేకుండా చూసుకో వాలన్నారు. భూమి సమస్యలతో పాటు, ఇతర రెవి న్యూ అంశాలకు మిగతా 2లో

# అత్యంత వైభవంగా శ్రీవేణుగోపాల సీతారాచంద్ర స్వామివార్ల శోభాయాత్ర

### – తొమ్మిది రకాల ఇత్తడి వాహనాల పై స్వామివార్ల శోభాయాత్ర



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని రామాలయం దేవాలయంలో కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శ్రీవే ణుగోపాల, సీతారామచంద్రస్వామి గోదాదేవి సహిత స్వామి వార్ల శోభాయాత్ర బుధవారం తె ల్లవారు జామున అత్యంత వైభవంగా జరిగింది. మిగతా 2లో

సూర్య



# సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు 270 ఎకరాల స్థలం

(మొదటిపేజీ తరువాయి)

భూముల వివరాలు, తీసుకున్న చర్యలపై ఉప ముఖ్యమంత్రి కోరిన సందర్భంలో నల్గొండ జిల్లా వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ జిల్లా వ్యాప్తంగా 11 సైట్లలో 270 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించడం జరిగిందని, ఇదివరకే రెవెన్యూ, ఫారెస్ట్ ఇతర అధికారుల ఉమ్మడి తనిఖీ సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. మరోసారి ఆదివారంలోగా తనిఖీ నిర్వహించి ఆ భూములలో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలపై నివేదికను సమర్పిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి లోపు గుర్తించిన భూముల ఉమ్మడి తనిఖీ, మ్యాచింగ్, బ్యాచింగ్ సైతాన్ని పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం వివిధ రకాల కార్యక్రమాలను చురుకుగా అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగా 1000 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తిని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనివల్ల మహిళలకు ఆర్థికపరమైన సాధికారత లభిస్తుందన్నారు. ఇందుకుగాను అన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్లు తక్షణమే సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు భూమి గుర్తింపుతో పాటు ,ఆర్థికపరమైన చేయూతకు బ్యాంకు అధికారులతో ప్రత్యక్షంగా మాట్లాడాలని, గుర్తించిన భూములలో ఉమ్మడి తనిఖీలు నిర్వహించి ఆ భూములలో పవర్ ప్లాంట్ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగువేల ఎకరాలకు గాను ఇప్పటివరకు సుమారు 890 ఎకరాలు గుర్తించడం జరిగిందని, తక్షణమే తక్కిన భూములు గుర్తించాలని, ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలను త్వరితగతిన అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు. అటవీ భూములలో విద్యుదీకరణ కష్టం కాబట్టి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే గిరిజనులు పండించుకునేందుకు వీలు కలుగుతుందని అన్నారు. అటవీ గిరిజన సంక్షేమ గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా అటవీ భూముల్లో భూమి అభివృద్ధి, గిరిజనులకు ఆదాయం వచ్చే కార్యక్రమాలను చేపట్టాలని, వీటిని ప్రాధాన్యత క్రమంలో తీసుకొని త్వరితగతన పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. అలాగే మహిళా సంఘాల ద్వారా సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు అన్ని జిల్లాల్లో 5 ఎకరాల లోపు స్థలాన్ని గుర్తించాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రస్థాయి నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య, సీఎం కార్యదర్శి, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ హాజరుకాగా, జిల్లా నుండి జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, డి ఆర్ డిఓ శేఖర్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఈ వెంకటేశ్వర్లు, రెడ్ కో జిల్లా మేనేజర్ ఎం.పాండురంగారావు తదితరులు హాజరయ్యారు.

# కేటీఆర్‌కు ఈ రేసింగ్ ముఖ్యం

నల్గొండ జిల్లా బ్యూరో

టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఈ రేసింగ్ ముఖ్యమని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతన్నలను ఆదుకోవడం ముఖ్యమని విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. నల్గొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఈ రేసింగ్ నిద్రలో కూడా కనబడుతున్నట్లు ఉందన్నారు. కేటీఆర్ తప్పు చేయకపోతే కేసులకు ఎందుకు భయపడుతున్నారని చట్టం దృష్టిలో అందరూ సమానమేనని అందుకే కేటీఆర్ పైన విచారణ జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని ఏడాదికి రూ.10 వేలనుండి 12 వేలకు పెంచడంతోపాటు భూమిలేని కౌలు రైతులకు ఏడాదికి రూ.12,000 లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. డిండి ప్రాజెక్టు కొరకు 1800 కోట్ల రూపాయలు నిధులు క్యాబినెట్ మీటింగ్ లో విడుదల చేసిన ముఖ్యమంత్రి కి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డిండి ప్రాజెక్టు ద్వారా అదనంగా మూడు లక్షల అరవై వేల ఎకరాలకు సాగందుతుందని దీంతో దేవరకొండ, మునుగోడు నియోజకవర్గం రైతులు అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఆర్ ఆర్.ఆర్ కొరకు విశేషంగా కృషి చేసి టెండర్ దశకు తెచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం విజయ డైరీ 100 కోట్ల అప్పులు ఉందని ప్రస్తుతం 50 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి నిధులు విడుదల చేశారని దీంతో రైతులకు బకాయిలు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. 4లక్షల పదివేల లీటర్ల పాలు లభ్యమవుతున్నాయని అయితే 3లక్షల పదివేల లీటర్లు అమ్మకం జరుగుతుందని మిగిలిన లక్షన్నర లీటర్ల పాలను పౌడర్, నెయ్యి చేస్తున్నామన్నారు. విజయ డైరీ లాభాల్లో పయనించేందుకు ముఖ్యమంత్రి నిధులు కేటాయించాలని కోరమన్నారు. కొత్తగా అంగన్వాడీలకు, హాస్టళ్లకు విజయ డైరీ పాలను వాడాలని అదేవిధంగా అన్ని దేవాలయాల్లో విజయ డైరీ కాలు, దీని వాడాలని ఇటీవల జీవో విడుదల చేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయ డైరీ అభివృద్ధి పదంలో నడిపించి రైతులకు లాభాలు కలిగే విధంగా తాను నిరంతరం కృషి చేస్తానన్నారు. బిజెపి కేంద్రమంత్రి కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ పై అసభ్యకరంగా మాట్లాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కేంద్రమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచరకుంట్ల గోపాల్ రెడ్డి, అయితగాని స్వామి గౌడ్, దుబ్బ అశోక్ సుందర్, మూనాస వెంకన్న, మందడి మధుసూదన్ రెడ్డి చిలకరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 2025 కాలమానిలు దినచర్య పుస్తకాలు ఆవిష్కరణ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో 2025వ సంవత్సరం కాలమానీలు, దినచర్య పుస్తకాలు ఆవిష్కరణ చేశారు. అనంతరం సభ్యులకు కాలమానీలు దినచర్య పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చౌటుప్పల మండల శాఖ ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్య మాట్లాడుతూ పెన్షనర్ల పట్ల ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్ ఇన్కమ్ టాక్స్ సంబంధిత విషయాలలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.మోహన్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు ఎం.రాజయ్య, ఎండి రజక్, బి.ఆగ య్య, బి.బుచ్చయ్య, ఎన్ కృష్ణయ్య, ఎస్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా

# డ్రైవ్ మోడ్‌లో పరిష్కరించాలి

నల్గొండ జిల్లా బ్యూరో

సంబంధించిన పిర్యాదులన్ని సకాలంలో పరిష్కరించి సమస్యలు లేని కార్యాలయంగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రతి విషయంపై క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించే వాటిని క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పరిష్కరించాలన్నారు. ఎలాంటి సమస్య లేకున్నా పదేపదే సమర్పించే బోగస్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి కేంద్రకరించి మరోసారి దరఖాస్తు చేయకుండా చర్య తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బండపాలెం గ్రామానికి చెందిన భూమి సమస్యపై వచ్చిన పిర్యాదుదారులతో మాట్లాడారు. భూమి మోకా పై ఉన్నవారు, పట్టా వివరాలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివాదం ఉన్న భూమి విషయం లో ఇరువైపులా నిరభ్యంతర ధ్రువపత్రాన్ని తీసుకొని భూమి మోకా మీద ఉన్న వారికి నిబంధనల ప్రకారం పట్టా చేయాలని తహసిల్దారు మధుసూదన్ రెడ్డికి సూచించారు. ఎంపిటిఓతో మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం కొరవకుండా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే డేటా ఎంట్రీ తదితర అంశాలపై సూచనలు చేశారు. తరచు పాఠశాలలు,ఇతర సంస్థలు సందర్శించాలని ఆదేశించారు. తహసిల్దార్ మనసూదన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# శ్రీవేణుగోపాల సీతారాచంద్ర స్వామివార్ల శోభాయాత్ర

నల్గొండ జిల్లా బ్యూరో

వందల సంవత్సరాల నుండి దేవాలయంలో ఉన్న రకాల ఇత్తడి వాహనాలపై దేవతా మూర్తులను, అమ్మ వార్లను అందంగా అలకరించి పుర వీధులలో విద్యుత్ కాంతుల మధ్య 108 కాగడాలతో ఊరేగించారు. శోభాయాత్ర వాహన శ్రేణికి ముందుగా విశ్వక్సేనుడు పల్లకిలో బయలుదేరాడు. చిన్న, పెద్ద గరుడవాహనాలపై సీతారామ చంద్ర స్వామి, వేణుగోపాలస్వామి, కల్పవృక్ష వాహనంపై గోదాదేవి, హనుమ వాహనంపై శిఖర పెరుమాళ్లు, అశ్వ వాహనంపై నమాల్వార్లు, చిలుక వాహనంపై పెరియాల్వార్ల దేవతామూర్తులను పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరించి ఊరేగించారు. రామ నామాన్ని నిలుపుకున్న హనుమంతుడు గజ వాహనంపై శోభాయాత్రకు బయలుదేరాడు. శోభాయాత్ర సందర్భంగా దేవాలయాన్ని రంగురం గుల విద్యుత్ దీపాలతో, పూలు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. మహిళా భక్తులు దేవాలయానికి మంగళ హారతులతో పాల్గొనడం విశేషం. స్వామివారి పెద్ద గరుడ వాహనాన్ని మోసేందుకు భక్తులు పోటీపడ్డారు. మహిళలు పురవీధులన్నీ వివిధరకాల రంగులతో రంగవల్లులతో స్వామివారికి స్వాగతం పలి కారు. మహిళా భక్తుల కోలాటాలతో, గోవిందనామ స్మరణతో వీధులన్ని మారోగ్మా యిపాత బస్టాండ్ వద్ద ఎదుర్కొళ్ల మహోత్సవం కన్నుల పండుగల అర్చక స్వాములు వేద పారాయణంతో నిర్వహించారు. వేదపండితుల వేదపఠనం రమణీయంగా సాగింది. తిరుప్పావై, హారతి పాటలు ఎంతో వైభవంగా సాగాయి. అన్నమయ్య భజన మండలి పాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. పట్టణ భక్తులు, పుర ప్రముఖులు బోయలుగా స్వామి వారి వాహనాలను తమ భుజాలపై మోసి ఊరేగించడం విశేషం. కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, ఆలయ అభివృద్ధి మండలి సభ్యు లు గుండా రమేష్, నందయ్య, కోట సూర్య ప్రకాష్‌రావు, మహిళలు వంకాయల పద్మ, భారతమ్మ, పద్మ, అర్చకులు స్థానాచార్యులు,పట్టణ ప్రముఖులు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## – జిల్లా సైబర్ సెక్యూరిటీ డియస్పీ ఎస్.శ్రీనివాసరావు




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండంతో ప్రస్తుతం జరుగుతున్న డిజిటల్ అరెస్టు పైన అవగాహ న కలిగి ఉండాలని జిల్లా సైబర్‌సెక్యూరిటీ డియస్పీ ఎస్.శ్రీనివాసరావు అన్నారు.బుధవారం జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్‌నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్‌క్రైమ్ ఏర్పాటు చేసిన సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సైబర్ నేరాలకు గురికాకుండా ముందుగానే గుర్తించాలని, వాట్సప్‌లో వచ్చిన ఏపీకె ఫైల్స్ ఇన్‌స్టాల్ చేయవద్దని, లోన్‌యాప్స్‌లో లోన్ తీసుకోకూడదని, క్రెడిట్ కార్డు వంటి నేరాల గురించి అవగాహన కల్పించారు. సైబర్ ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నెంబర్ 1930, సైబర్‌క్రైమ్.గౌట్.ఇన్ ను సంప్రదించాలన్నారు. పోలీస్ సహాయం కోసం 100కు డయల్‌కు సమాచారం అందజేయాలన్నారు.అనంతరం హుజూర్ నగర్ సిఐ చరమందరాజు మాట్లాడుతూ అధిక లాభాలు వస్తాయని నమ్మి పెట్టుబడి వంటివి పెట్టి మోసపోకూడదని సూచించారు.ఎస్ఐ రవీంద్రనాయక్ మాట్లాడుతూ సోషల్‌మీడియాకు సంబంధించి మోసపూరిత ఖాతాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు,విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చవగాని సైదులుగౌడ్,మాజీ సర్పంచ్ చామకూరి గురుపాదంలు అన్నారు.బుధవారం మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో రూ.5లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సిసిరోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిసి,బీటీ రోడ్ల నిర్మాణాలకు పెద్దపీట వేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు.కార్యక్రమంలో చామకూరి మధు, మాజీ వార్డుమెంబర్ మేరిగ రామయ్య, కొత్తపల్లి జార్జి,రణపంగు సీతయ్య,కస్తాల శాంతయ్య,కీత చందర్‌రావు,కొత్త నాగరాజు,దుగ్గి వెంకటేశ్వర్లు, కారింగుల శివ పాల్గొన్నారు.

# 12 నుండి పెద్దమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరులోని శ్రీ పెద్దమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12 నుండి ప్రారంభమవుతాయని ముదిరాజ్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మన్నే భీమయ్య, కోమటి మత్స్యగిరి తెలిపారు. ముదిరాజ్‌ల కుల దైవం పెద్దమ్మ తల్లి ఆలయ 17 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలు మూడు రోజుల పాటు జరుగుతాయన్నారు. 12 న అభిషేకాలు, ప్రత్యేక పూజలు,13 న భోగి రోజు పెద్దమ్మ తల్లి, గంగమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తారని, సంక్రాంతి రోజున ముదిరాజ్‌ల వన భోజనాలతో బ్రహ్మోత్సవాలు ముగిస్తాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# రాష్ట్ర బిజెపి కార్యాలయంపై జరిగిన దాడికి నిరసన



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర బిజెపి కార్యాలయం పై జరిగిన దాడిని నిరసిస్తూ బుధవారము బిజెపి పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్ ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో నేతాజీ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిక్క కృష్ణ, సుర్కంటి రంగారెడ్డి, చెరుకు వెంకటేశం, తండ రమేష్ ,మేకల చొక్కా రెడ్డి ,గొలనుకొండ ప్రభాకర్ ,బైరు వెంకటేశం, చెరుకు రాము గౌడ్, ఒంటెద్దు సత్యం ,భారత బాలరాజ్, గంగాపురం శ్రవణ్, జ్ఞానేశ్వర్, సిద్దు, బడుగు శ్రీకాంత్, గంగాదేవి విజయ్, బొక్క భగవంతరెడ్డి, దోసపాటి అంజయ్య, ఎర్ర లక్ష్మణ్, భగవాన్, చంద్రహస్ తదితరులు పాల్గొన్నారు.

***యాదగిరిగుట్ట :*** బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో బస్టాండ్




వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ బిజెపి స్టేట్ ఆఫీస్ పైన కాంగ్రెస్ గుండాలు దాడి చేయడానికి మేము తీవ్రంగా ఖండిస్తున్నాం,పార్టీ ఆఫీస్ పై దాడి చేసి రాళ్లతో కోడిగుడ్లతో కొట్టి మా యొక్క నాయకులను గాయపరచడాన్ని పూర్తిగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ తమ యొక్క యూత్ కాంగ్రెస్ నాయకులకు ఇదే సంస్కారం నేర్పుతోందా దాడులు మీ సంస్కారం అయితే ప్రతి దాడి మేము ప్రారంభిస్తే రాష్ట్రంలో గాని దేశంలో గాని మీ పార్టీ ఆఫీసులు ఉండవు,మీ నాయకులు ఉండరు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మసులుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్ గారు జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య గారు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కిషన్ నాయక్ గారు మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం ప్రధాన కార్యదర్శిలు ఆకుల చంద్రమౌళి జిల్లా భానుచందర్ ,గజం సంతోష్ గౌడ్ ,పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు మందుజు నరేష్ గారు బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బోడబుచ్చిబాబు ,సీనియర్ నాయకులు బెలిదే అశోక్ ,మిట్ట వీరేష్ ,ఆలేటి కర్ణ, వాల్మీకి అజయ్ ,పలుగుల సురేష్ ,ఆలేటి శీను ,వంగ శ్రీకాంత్ ,ఆకుల దేవేందర్ ,శివరాత్రి శ్రీశైలం ,కర్రి శ్యామ్ ,సుద గాని శివ ,భోగ అజయ్ శివరాత్రి అనిల్ ,కాదూరి ప్రమోద్ ,తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయిని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ



గుర్రంపోడ్, మేజర్ న్యూస్ : గుర్రంపోడు మండల సీనియర్ పాత్రికేయులు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తండ్రి, విశ్రాంత ఉపాధ్యాయుడు వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి నిన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈరోజు వారి నివాసంలో వారి పార్థీవ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించిన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పి, ఎన్నో కుటుంబాలకు వెలుగునిచ్చిన విశ్రాంత ఉపాధ్యాయుడు వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి మరణించటం బాధాకరమని అన్నారు. వీరి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బి.ఆర్.యస్ పార్టీ నాయకులు కునూరి సైదిరెడ్డి, వేముల యాదయ్య,మేకల నాగిరెడ్డి,మాజీ సర్పంచ్ వద్దిరెడ్డి రవీందర్ రెడ్డి,కోటిరెడ్డి,బాలరాజు, రేపాక లక్ష్మయ్య మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాలను స్వచ్ఛందంగా తొలగించాలి



హుజూర్‌నగర్‌రూరల్‌: పట్టణంలోని మెయిన్‌రోడ్డుకు ఇరువైపుల ఉన్న డ్రైనేజీలపై, డ్రైనేజీల మూలమలుపులపై, ఫుట్‌పాత్‌లు, డబ్బా కొట్లు,పండ్ల కొట్లు,ఇతర వాణిజ్య సముదాయాలు ఏర్పాటు చేసుకోవడం వలన డ్రైనేజీలోకి నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన మ్యాన్ హోల్స్ మూసుకపోయి నీరు వెళ్లక కురిసిన వర్షానికి పట్టణంలోని అనేక ప్రాంతాలు నీటమునిగి ఇబ్బందులు పడాల్సి వస్తుందని, డ్రైనేజీలపై, ప్రధాన రహదారికి ఇరువైపుల ఫుట్‌పాత్‌లపై డబ్బా కొట్లు ఏర్పాటు చేసుకున్న వారు వారి యొక్క దుకాణాలను స్వచ్ఛందంగా తొలగించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దుకాణాలు తొలగించుటలో పురపాలక సంఘం వారికి పట్టణ ప్రముఖులు, డబ్బా కొట్లు ఏర్పాటు చేసుకున్నవారు సహకరించి పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ కోరారు.

# ట్రాఫిక్ నియమాల పైన అవగాహన సదస్సు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల యాదగిరిగుట్ట యందు బుధవారం రోజు %చీూ% ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ %ూ%. మంజుల మేడం అధ్యక్షతన అసహెల్ సార్ ట్రాఫిక్ నియమాల పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ట్రాఫిక్ నియమాల పైన మంచి అవగాహన కలిగి ఉండాలని, రోడ్డుపై నడిచేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ నడవాలని విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని అలాగే హెల్మెట్ లేకుండా ఎవరైనా వాహనం నడిపితే ప్రమాదాలు జరుగుతాయని అందరూ తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాంబాబు, ట్రాఫిక్ కానిస్టేబుల్స్, కళాశాల అధ్యాపక బృందం, ఇతర నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలను పక్కదారి పట్టిస్తున్న ప్రభుత్వం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఇచ్చిన హామీలు అమలు చేయ చేతగాక అరెస్టులంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పక్కదారి పట్టిస్తుందని మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం కంటే పదవుల మీదనే మోజు ఎక్కువని, పదవుల కోసం రైతుబంధు 15000 ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం పదవిలోకి రాగానే 12,000 ఇస్తామనటమే అందుకు నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడ అమలుచేయరని, వారన్నట్లుగా ఆరు గ్యారెంటీలు అమలు చేయలేకపోయినట్లైతే వారికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.

# బాధితుడికి ఫోన్ అందజేసిన గుర్రంపోడ్ ఎస్సై మధు

నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో సోమవారం పోలీసులు లక్ష యాభై వేల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దేవరకొండ అదనపు ఎస్పీ మౌనిక నాయక్ తో ప్రారంభించారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన 24 గంటలు గడవకముందే లక్ష పదివేల రూపాయలు సెల్ ఫోన్ ని ఓ యువకుడు పోగొట్టుకోగా సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి బాధితుడికి సెల్ ఫోన్ ని అందించారు.వివరాల్లోకి వెళ్తే నల్గొండకు చెందిన పురుషోత్తం మంగళవారం సాయంత్రం గుర్రంపోడు సెంటర్ లో తన సెల్ ఫోన్ ని ఓ దుకాణం వద్ద పోగొట్టుకున్నాడు.వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా విచారణ చేపట్టిన ఎస్సై పసుపులేటి మదు సీసీ కెమెరాల ఆధారంగా 2గంటల్లోనే సెల్ ఫోన్ దొరికిన వ్యక్తిని గుర్తించి అతని నుండి బాధితుడికి అప్పగించారు. దీంతో పోగొట్టుకున్న ఫోన్ దొరకడంతో బాధితుడు పురుషోత్తం ఆనందం వ్యక్తం చేస్తూ ఎస్సై మదు, పోలీసు సిబ్బంది కిరణ్, సైదులుకి కృతజ్ఞతలు తెలిపాడు.ఎస్సై మదు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకి దాతలు ముందుకు రావాలని, ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు.

# బీ.ఆర్.యస్ పార్టీ నాయకుడును సందర్శించిన. కంచర్ల. భూపాల్ రెడ్డీ

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నేడు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నల్గొండ మండలం అనంతారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మామిడి బుచ్చయ్య మరణించడంతో వారి భౌతిక దేహాన్ని సందర్శించి, పూల మాలలు సమర్పించి నివాళులర్పించారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి , కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా, మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని యాదయ్య, నల్గొండ మండల పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్. మామిడి లింగయ్య, మాజీ సర్పంచ్ మామిడి వీరమణమ్మ స్థానిక నాయకులు కేదారి, సుంకరబోయిన వెంకన్న, కడారి వెంకన్న,ఆగు శ్రీనివాస్, మెడ సైదులు, సుకుమార్, మామిడి మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలి

## మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బుధవారం మండలంలోని కల్వలపల్లి గ్రామంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుమలేశ్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మా గ్రామంలో డ్రైనేజీ సమస్య, అంతర్గత సీసీ రోడ్ల సమస్య ఉన్నవని అవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యలు 11 కెవి లైన్లు ఇండ్ల మీదుగా ఉండటం వలన ప్రమాదం పొంచియున్నదని వెంటనే మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు.గ్రామంలోసీసీ రోడ్లు, కల్వల పల్లి గ్రామం నుండి గూడపూర్ వరకు బిటి రోడ్డు మంజూరు చేయాలని తెలిపారు. అప్పాజీపేట నుండి, కల్వల పల్లికి అదేవిధంగా కల్వలపల్లి నుండి కొత్తగూడెం వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు.డంపింగ్ యార్డ్‌ను లక్షలు ఖర్చుపెట్టి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశారని,చెత్త అక్కడ వేయకుండా నల్ల చెరువులో వేస్తున్నారని, చెత్తను చెరువులో పోయకుండా చేయాలని ఆయన అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శివంటే పాక అయోధ్య, మండల నాయకులు శివర్ల వీరమళ్ళు, అమరేందర్ రెడ్డి, యాదిరెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ పాలకవర్గం సమావేశం

## గుడిపాటి సైదులు

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో పాలకవర్గం బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ గతంలో రూ.8కోట్లు ఉన్న సొసైటీ టర్నోవర్ ను ఐదేళ్ల కాలంలో రూ.25కోట్లకు చేర్చినట్లు, పాలకవర్గం సొసైటీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎలగందుల రామచంద్రు, భిక్షం రెడ్డి, మజీద్, పులుగుజ్జ యాకయ్య, ఈదప్ప, ఎడ్ల మల్లయ్య, రామనర్సమ్మ, పూలమ్మ, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

# చేనేత సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### చేనేత టై అండ్ డై అసోసియేషన్ 47వ వార్షికోత్సవ మహాసభ





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : చేనేత సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారము పోచంపల్లి చేనేత టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం 47వ వార్షికోత్సవ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షులు భారత లవ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నం పెట్టే రైతన్న తో పాటు బట్ట నేసే నేత కార్మికుడి కళ గొప్పదని ఆయన అన్నారు. చేనేత కార్మికుల కళా నైపుణ్యం వారి పనితీరు అద్భుతం అని కొనియాడారు. చేనేత సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. చేనేత సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా డూప్లికేట్ ఇక్కత్ చీరలను అరికట్టేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్ వార్షిక లావాదేవీలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, హ్యాండ్లూమ్ బోర్డు మాజీ డైరెక్టర్ కర్నాటి ధనంజయ, మాజీ ఎంపీపీ బడుగు దానయ్య, రాష్ట్ర చేనేత నాయకులు తడక వెంకటేశం, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, మాజీ ఆప్కో డైరెక్టర్ గర్దాసు బాలయ్య, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్, టై అండ్ డై మాజీ అధ్యక్షులు తడక రమేష్, భారత వాసుదేవ్ ,సీత సత్యనారాయణ, కస్తూరి సుదర్శన్, తడక యాదగిరి, సురపల్లి రవీందర్, రాపోలు శ్రీనివాస్, అంకం పాండు, గంజి యుగంధర్, అంకం మురళి,టై అండ్ డై అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముస్కూరి నరసింహ, గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజు, ఉపాధ్యక్షులు ఈపూరి ముత్యాలు, కుడికాల రామ్ నరసింహ, సహాయ కార్యదర్శిలు గంజి బాలరాజు, వనం దశరథ, సీతా సుధాకర్, కోశాధికారి మంగళపల్లి రమేష్, కార్యవర్గ సభ్యులు వనం శంకర్, సీత భవాని శంకర్, కడివేరు సత్యనారాయణ, కందగట్ల శంకరయ్య, రచ్చ భాస్కర్, సీత కృష్ణ, నామాల శ్రీనివాస్, వేముల నరేష్, కడవేరు భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసిన నాయకులను అరెస్టు చేయాలి

### - బిజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య

### - అరెస్టులతో ఆందోళనలను ఆపలేరు

మునుగోడు, మేజర్‌న్యూస్ : బిజెపి రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను ప్రభుత్వం వెంటనే అరెస్టు చేయాలి బిజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ దుండగులు దాడి చేసిన సందర్భంగా బుదవారం బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టులతో ఆందోళనలను ఆపలేరన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ధర్నా పేరుతో బిజెపి కార్యాలయం పై దాడి చేయడం తగదు అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలన్నారు.రాష్ట్ర కార్యాలయంపై దాడి కాంగ్రెస్ పార్టీ నాయకులు పిరికిపంద చర్యగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూధరన్ రెడ్డి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య,బిజెపి బిజెవైయం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు,నియెజక వర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లు మొగుదాల లింగ స్వామి,అక్కెనపల్లి సతీష్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గాలయ్య,మండల పార్టీ ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్,కొత్త శంకర్,ఏర్పుల క్రాంతి కుమార్,దళితమోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య,దళిత మోర్చా జిల్లా నాయకులు పందుల నర్సింహ,నీరుడు రాజారాం,సీనియర్ నాయకులు కంభంపాటి నర్సింహ,దాం విష్ణు,మండల కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంభంపాటి భూపాల్,బిజెవైయం మండల ప్రధాన కార్యదర్శి స్వామి,ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నేలకంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాఖ గ్రంథాలయంలో మౌలిక వసతులకు ఆమోదం

### - చైర్మన్ చిస్తి

భువనగిరి మేజర్ న్యూస్ : గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు శ్రీ అవైస్ రెహమాన్ చిస్తి గారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిస్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రానున్న రోజులలో జిల్లాలోని అన్ని గ్రంథాలయాలకు మౌలిక వసతులతో పాటు, సొంత భవనాల ఏర్పాటుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.సత్యనారాయణ జిల్లా విద్యాశాఖ అధికారి, ఎస్.మమతప్రాజెక్ట్ ఆఫీసర్ అడల్ట్ ఎడ్యుకేషన్ , శ్రీ ఎం. శ్రీనివాస చారి, జూనియర్ అసిస్టెంట్ జిల్లా పంచాయతీ కార్యాలయం, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ ఎం సుధీర్ గారు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయం గుండాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, వలిగొండ ,తుర్కపల్లి శాఖ గ్రంథాలయాలు భావన నిర్మాణాలకు ఆమోదం, ఆలేరు రామన్నపేట శాఖ గ్రంథాలయాలలో భవన మరమ్మత్తులు ఆమోదం, జిల్లా కేంద్ర గ్రంథాలయం, జిల్లాలోని శాఖా గ్రంథాలయాలలో మౌలిక వసతులు కల్పించుట కొరకు ఆమోదం తెలిపినారు.

# ప్రతి ఏకరాకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి /మేజర్ న్యూస్: రైతులను అభివృద్ధి చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కంకణ బద్ధులై ప్రత్యేక శ్రద్ధ వహించి, పేద రైతులకు ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం రైతులకు సాగునీరు అందించడం కోసం కొండపోచమ్మ నుండి యం తుర్కపల్లి కాల్వ ద్వారా సాగు నీటిని విడుదల చేసిన సందర్భంగా రైతులతో కలిసి నీటిలో పూలుచల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ వద్ద ఆగి ఉన్న 5కిమీ కాల్వ పనులు పూర్తి చేయించి కొండపోచమ్మ నుండి యం తుర్కపల్లి కాల్వ ద్వారా వడపర్తి,అనంతారం,తాజ్ పూర్,హన్మపురం,వడపర్తి కత్వ నుండి భువనగిరి చెరువులకు, భువనగిరి మండలంలోని గ్రామాలకు బీబినగర్ చెరువుకు నీటిని విడుదల చేసిన సందర్భంగా రైతులతో కలిసి నీటిలో పూలుచల్లి ప్రత్యేక పూజలు చేశారు. నీటిని విడుదల చేయటంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,..ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని,గత పాలకుల వైఫల్యంతో రైతులు నష్టపోయరని అన్నారు.రైతులతో అధికారులతో మాట్లాడి సమిష్టి కృషి తో కాల్వ పనులు పూర్తి అయ్యాయని అన్నారు.5కిమీ ఆగి ఉన్న కాల్వను 10రోజుల్లో పూర్తి చేసామని గత పాలకులు పది ఏండ్లు అయిన పూర్తి చేయలేదని మండిపడ్డారు. గత పాలకుల హయాంలో ప్రజలకు ఏమాత్రం లాభం జరగలేదని, కేవలం వారి కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని, ఇలాంటి పాలకుల వలనే రాష్ట్రం అప్పుల్లో కురుకోపోయి తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టపట్టించాలని అగ్ర వ్యక్తం చేశారు. రేవంత్ హయాంలో రైతుల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా భావిస్తూ రైతులకు సాగునీరు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, స్థానిక తాసిల్దార్ గుగులోతు దేశ్య నాయక్,భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాల చైర్మన్ మహమ్మద్ ఉర్ రెహమాన్ అవేస్ చిస్తీ, ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి కృష్ణారెడ్డి,కొండల్ రెడ్డి. బాబు రావు. చిన్నం శ్రీనివాస్,రవి కుమార్,చిక్కుల వెంకటేష్,శానర్,ననం కృష్ణ.శివ నంద్, సంబంధిత అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ తాగు నీటి సరఫరాలో అంతరాయం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్-వలిగొండ రహదారి ప్రధాన కూడలిలో జరుగుతున్న అభివృద్ధి పనులులో భాగంగా వరకట్‌పల్లి తాళ్లసింగారం నేలపట్ల చిన్నకొండూరు ఉపరితల ఓఎచ్బిఆర్‌లకు సరఫరా చేసే పైపులైన్ మరమత్తుల కారణంగా నీటి సరఫరాకు వరుసగా మూడు రోజులు పాటు అంతరాయం ఉంటుందన్నారు. చౌటుప్పల్ మండలంలోని 28 ఆవాసాలు ఆరేగూడెం, కాట్రేవు, పంతంగి,గుండ్లబావి, రెడ్డిబావి, తుంబావి, సైదాబాద్, అంకిరెడ్డిగూడెం, జిల్లెడు చెల్క, ఎస్.లింగోటం, జైకేసారం, అసోనిగూడెం, చౌటబావిగూడెం, పెద్దబావి గూడెం, నేలపట్ల, కుంట్లగూడెం, మందొల్లగూడెం, తూర్పుగూడెం, సింగరాయ చెరువు, చిన్నకొండూరు, రామసముద్రంబావి, పెద్దకొండూరు, నక్కలగూడెం, తంబల్లోనిబావి, గుడ్డోనిబావి, వెంకటబావి, మసీదుగూడెం, షేరీల్లలో నీటి సరఫరాలో అంతరాయం జరుగుతుందని తెలిపారు. వెంటనే సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసుకొని నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# చేనేత క్యాలెండర్ ఆవిష్కరణ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : చేనేత వృత్తులు ప్రతిబింబించే విధంగా అందమైన మల్టీకలర్లో చేనేత కార్మిక సంఘం 2025 క్యాలెండర్ తీసుకురావడం అభినందనీయమని చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ద్వారక్ అన్నారు. బుధవారం తెలంగాణ చేనేత కార్మిక సంఘం ముద్రించిన 2025 క్యాలెండర్ ను ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తో కలిసి నల్లగొండ లోని చేనేత జౌళి శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ ద్వారక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వృత్తులు ప్రతిబింబించే విధంగా మగ్గం , సాంచ, ఆసు ,పంటే, రాట్నం, లడీలు, తదితర చిత్రాలు మరియు ఆ సంఘం చేసిన పోరాటాల చిత్రాలను ముద్రించి నేటి తరానికి అందించడం జరిగిందని అన్నారు. వృత్తులు కోల్పోతున్న ఈ తరుణంలో వృత్తి రక్షణ వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు వివిధ రకాల స్కీములు పెట్టి పనిచేస్తున్నాయని అన్నారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని రుణాలు మాఫీ చేయాలని అనేక పోరాటాలు చేశామని గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిందని చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు అప్పుల బాధతో చేనేత పవర్ లూమ్ కార్మికులు సంవత్సర కాలంలోనే 27 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి చేనేత బీమా, చేనేత మిత్ర, త్రిఫ్ట్ పండు, బట్టల కొనుగోలు తదితర పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో చేనేత జోలి శాఖ డిఓ ప్రసాద్ ఎడిఓ గోపాల్ చేనేత పవర్ లూమ్ కార్మిక సంఘాల నాయకులు గంజి నాగరాజు ఏల శ్రీనివాస్ గడ్డం దశరథ , కర్నాటి శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దగ్ధం

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిజెపి నల్లగొండ మండల శాఖ ఆధ్వర్యంలో నిన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ గుండాలు కోడిగుడ్లు టమాటాలు, కర్రలు రాళ్లతో ఒక పథకం ప్రకారం దాడి చేసి అక్కడున్నటువంటి బిజెపి నాయకులను కార్యకర్తలని పై భౌతికంగా దాడి చేసి గాయపరచడాన్ని నిరసిస్తూ, నల్లగొండ మండల శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొత్తపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది



సూర్య



# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



వలిగొండ, మేజర్‌న్యూస్ : సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ ను వలిగొండ తాహసిల్దార్ పి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎస్సై వి యుగేందర్ గౌడ్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్నది సూర్య దినపత్రిక అని అన్నారు ప్రజా సమస్యలను వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సూర్య దినపత్రిక ముందుందన్నారు ఈకార్యక్రమంలో తాహసిల్దార్ కార్యాలయం అధికారులు పోలీసు సిబ్బంది జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ సూర్య రిపోర్టర్ నాగేల్లి వలి విజన్ ఆంధ్ర రిపోర్టర్ పాలోజు రాజయ్య ప్రజా దర్బార్ రిపోర్టర్ గన్నెబోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు

# అత్యంత వైభవంగా శ్రీవేణుగోపాల సీతారాచంద్ర స్వామివార్ల శోభాయాత్ర

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని రామాలయం దేవాలయంలో కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శ్రీవే ణుగోపాల, సీతారామచంద్రస్వామి గోదాదేవి సహిత స్వామివార్ల శోభాయాత్ర బుధవారం తెల్లవారు జామున అత్యంత వైభవంగా జరిగింది. వందల సంవత్సరాల నుండి దేవాలయంలో ఉన్న రకాల ఇత్తడి వాహనాలపై దేవతామూర్తులను,అమ్మ వార్లను అందంగా అలకరించి పుర వీధులలో విద్యుత్ కాంతుల మధ్య 108 కాగడాలతో ఊరేగించారు. శోభాయాత్ర వాహన శ్రేణికి ముందుగా విశ్వక్సేనుడు పల్లకిలో బయలుదేరాడు. చిన్న,పెద్ద గరుడవాహనాలపై సీతారామచంద్రస్వామి, వేణుగోపాలస్వామి,కల్పవృక్ష వాహనంపై గోదాదేవి, హనుమవాహనంపై శిఖర పెరుమాళ్లు, అశ్వ వాహనంపై నమాల్వార్లు,చిలుక వాహనంపై పెరియాల్వార్ల దేవతామూర్తులను పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరించి ఊరేగించారు. రామనామాన్ని నిలుపుకున్న హనుమంతుడు గజ వాహనంపై శోభాయాత్రకు బయలుదేరాడు. శోభాయాత్ర సందర్భంగా దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ ధీపాలతో,పూలు,మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. మహిళా భక్తులు దేవాలయానికి మంగళ హారతులతో పాల్గొనడం విశేషం. స్వామివారి పెద్ద గరుడ వాహనాన్ని మోసేందుకు భక్తులు పోటీపడ్డారు. మహిళలు పురవీధులన్నీ వివిధరకాల రంగులతో రంగవల్లులతో స్వామివారికి స్వాగతం పలికారు. మహిళా భక్తుల కోలాటాలతో,గోవిందనామ స్మరణతో వీధులన్ని మారోగ్మాయిపాత బస్టాండ్ వద్ద ఎదుర్కొళ్ల మహోత్సవం కన్నుల పండుగల అర్చక స్వాములు వేద పారాయణంతో నిర్వహించారు. వేదపండితుల వేదపఠనం రమణీయంగా సాగింది. తిరుప్పావై,హారతి పాటలు ఎంతో వైభవంగా సాగాయి. అన్నమయ్య భజన మండలి పాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. పట్టణ భక్తులు,పుర ప్రముఖులు బోయలుగా స్వామివారి వాహనాలను తమ భుజాలపై మోసి ఊరేగించడం విశేషం. కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, ఆలయ అభివృద్ధి మండలి సభ్యులు గుండా రమేష్, నందయ్య,కోట సూర్య ప్రకాష్‌రావు, మహిళలు వంకాయల పద్మ, భారతమ్మ,వెన్నె పద్మ, అర్చకులు స్థానాచార్యులు,పట్టణ ప్రముఖులు, మహిళలు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చవగాని సైదులుగౌడ్,మాజీ సర్పంచ్ చామకూరి గురుపాదంలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో రూ. 5లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టిన సిసిరోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిసి,బీటీ రోడ్ల నిర్మాణాలకు పెద్దపీట వేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. కార్యక్రమంలో చామకూరి మధు, మాజీ వార్డుమెంబర్ మేరిగ రామయ్య, కొత్తపల్లి జార్జి,రణపంగు సీతయ్య,కస్తాల శాంతయ్య,కీత చందర్‌రావు,కొత్త నాగరాజు,దుగ్గి వెంకటేశ్వర్లు, కారింగుల శివ పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులు పాటించి రైతులు అధిక దిగుబడులను సాధించాలి

## – వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్

## – రైతులకు అవగాహన సదస్సు



మునుగోడు, మేజర్‌న్యూస్ : యాజమాన్య పద్ధతులు పాటించి రైతులు అధిక దిగుబడులను సాధించాలనీ పులిపల్పుల వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్ కోరారు. బుదవారం మండలంలోని కల్వలపల్లి గ్రామంలో ప్రస్తుత యాసంగి సీజన్లో రైతులు సాగు చేస్తున్నటువంటి వరి మరియు కూరగాయలు, మొక్కజొన్న, వేరుశెనగ పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు కల్పించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నీటిపారుదలను చాలా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. వరి పంట యాజమాన్య పద్ధతులు, ఎరువుల, సస్యరక్షణ యాజమాన్యం పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు చివర్ల వీరమల్లు, సాగర్ల మల్లేష్, పర్లే సత్తిరెడ్డి, కురుపాటి లింగయ్య, చివర్ల పాపయ్య, వంటపాక అచ్చయ్య రాములు, జేజాల యాదిరెడ్డి, కన్నబోయిన వీరయ్య, మల్లమ్మ సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు. మహిళా సాధికారతే రేవంత్ ప్రభుత్వ లక్ష్యం

## స్వయం సహాయక సంఘాల ద్వారా

# 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రత్యేక ప్రణాళిక అమలు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

భువనగిరి, మేజర్‌న్యూస్ : స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్టంలో మహిళా సాధికారత లో భాగంగా రేవంత్ ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారికి అభివృద్ధి చెందడానికి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం అని, పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ (రిడ్కో) ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని,ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని,కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది. భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి (పీఎం కుసుం) పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. (తెలంగాణ రిడ్కో)పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని,దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ స్వయం సహాయక సంఘముల సభ్యుల సహకారముతో దేవాలయ,ప్రభుత్వ భూములలో సోలార్ పవర్ ప్లాంటు ఏర్పాటుకు, కరెంట్ ఉత్పత్తి చేయుటకు యాదాద్రి భువనగిరి జిల్లా లోని మోత్కూరు మున్సిపాలిటీ పరిదిలోని భిజులాపురం నందు గల శ్రీ మత్స్య గిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం భూమి సర్వే నెం 452, 453 లలోని ఎకరములు 15.33 గుంటల స్థలం సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు స్థలం పరిశీలించి ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. మిగతా ప్రక్రియ కూడా వేగవంతం పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లోజిల్లా అటవీ శాఖ అధికారి పద్మజా,సుదీర్,ఎస్ .ఇ ఎలక్ట్రిసిటీ శ్రీనివాస్ చారి, డి.ఇ. ఎలక్ట్రిసిటీ శ్రీనివాస్,అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమకారుల పాదయాత్రను విజయవంతం చేయండి

## సగ్గం మల్లయ్య, ఎనగందుల మల్లేష్

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ ఈనెల 19న జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని మలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు సగ్గం మల్లయ్య, ఎనగందుల మల్లేష్ నేత కోరారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ఈనెల 19న కొత్తగూడెం మారోజు వీరన్న స్తూపం వద్ద నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేయడం జరుగుతుందని, మలిదశ ఉద్యమకారులకు ప్రభుత్వ ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు చెన్న రామ్మూర్తి, బెడద రాములు, కంచర్ల విజయ్ పాల్గొన్నారు.

### స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో

# శిక్షణ కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి

### చైర్మన్ డా"ఎన్ .కిషోర్ రెడ్డి




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో గ్రామీణ మరియు పట్టణ నిరుద్యోగ యువత కు వివిధ కోర్సుల కు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్ వసతి కల్పించనున్నట్లు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని సంస్థ చైర్మన్ డా"ఎన్ .కిషోర్ రెడ్డి బుధవారము ప్రకటనలో తెలిపారు. కోర్సు వివరాలు బేసిక్ కంప్యూటర్స్ (డాటా ఎంట్రీ ఆపరేటర్స్)కోర్సుకు గాను 3 1/2నెలల కాలపరిమితి, విద్యార్హత ఇంటర్మీడియట్ పాస్ ,ఎకౌంట్ అసిస్టెంట్ (ట్యాలీ)కోర్సుకు గాను 3 1/2నెలల కాలపరిమితి , విద్యార్హత బీకాం పాస్, కంప్యూటర్ హార్డ్ వేర్ అసిస్టెంట్ కోర్సుకు గాను 3 1/2నెలలు కాలపరిమితి , విద్యారత ఇంటర్మీడియట్ పాస్ , ఆటోమొబైల్ 2 వీలర్ సర్వీస్ కోర్సు కు గాను 3 1/2 నెలల కాలపరిమితి , విద్యార్హత పదవ తరగతి పాస్, సెల్ ఫోన్ మరియు ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ కోర్సుకు గాను 4 నెలల కాలపరిమితి, విద్యార్హత పదవ తరగతి పాస్, ఎలక్ట్రీషియన్ కోర్సుకు గాను 5 నెలల కాలపరిమితి, విద్యార్హత పదవ తరగతి పాస్, సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్, సర్వీస్ కోర్సుకు గాను 4నెలల కాలపరిమితి, విద్యార్హత పదవ తరగతి పాస్ అయి ఉండాలని అర్హత గల 18 నుండి 30 వయసు గల గ్రామీణ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు అర్హత గల ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ సెట్, 2 పాస్ పోర్ట్ ఫోటోలు ,ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో 16 జనవరి 2025న సంస్థలో జరిగే అడ్మిషన్ కౌన్సిలింగ్ కు హాజరు కావాలని తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్: 9133908000, 9133908111, 9133908222,9948466111లను సంప్రదించాలని తెలిపారు.

# మలిదశ ఉద్యమకారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమస్యల పట్ల జిల్లా మంత్రి, సిఎం సానుకూలంగా స్పందించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం చైర్మన్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. మలిదశ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్‌పహాడ్ దర్గా నుండి సూర్యాపేట జిల్లా కేంద్రానికి చేపట్టిన పాదయాత్ర బుధవారం నేరేడుచర్ల, గరిడేపల్లి మీదుగా పొనుగోడు, గడ్డిపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల ప్రచారం సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మలిదశ ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో కూడిన  ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారని, నెలకు రూ.25వేలు పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. అనేక నిర్బంధాలకు లోనై, అనేక కేసుల పాలై, జైళ్లపాలై అసమాన త్యాగులు చేసి 2001 నుండి 2014 వరకు జీవితంలో అత్యంత విలువైన సమయాన్ని వెచ్చించి, కుటుంబాలకు దూరమై 1400 మంది విద్యార్థుల ఆత్మబలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాల్సి బాధ్యత పాలకులపై ఉందన్నారు. కార్యక్రమంలో ధనుంజయనాయుడు, రాంసైదులు,ఇంజమూరి రాజేష్,ధనయ్యగౌడ్, పోకల వెంకటేశ్వర్లు,పిడమర్తి అంజి, పొలిశెట్టి రామయ్య,మామిడి అంజయ్య,మచ్చ హుస్సేన్ , పగిడిలింగస్వామి, హుస్సేన్,పెరుమాళ్ల సతీష్, వల్లంకొండ హరిబాబు, నాగార్జున,చిలక బాబు,రణపంగ సైదులు,వనపట్ల శోభ, ఇంతియాజ్,అమరవరపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ తుర్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర భారతీయ పార్టీ నాంపల్లి కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడికి నిరసనగా దిష్టిబొమ్మ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వము పాలనలో ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమై ప్రజల దృష్టిని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల రమేష్, ఆకుల సైదులు, డొంకెన రాజు గౌడ్, చిన్న చలమయ్య ,మండల ప్రధాన కార్యదర్శి ఏడుమూల ఆంజనేయులు, జక్కుల వెంకటేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు, బానోతు శంకర్ నాయక్, భీమారం కనకయ్య, రాము నాయక్, ఆకుల శీను, గొర్ల రామచంద్రం, ఆకుల భాస్కర్ , గోనె విజయ్, కందుకూరి వేణు ,ప్రభాకర్, శ్రీకాంత్ నాయక్, మైసయ్య, బచ్చల గోపి, పెండెం నరసింహులు, మల్లయ్య, భాస్కర్, పాముల రవి, కానమైన నరేష్ ,పాముల రామచంద్రం, భాస్కర్ పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

### ట్రాఫిక్ ఎస్సై సాయిరాం




సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ప్రతిరోజు తమ వాహనాలు కండిషన్ చెక్ చేసుకోవాలని, ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, తక్కువ దూరం ఉన్న రాంగ్‌రూట్‌లో ప్రయాణించవద్దని తెలిపారు. ఆటోలు కెపాసిటికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, రోడ్డు మీద వెళ్తున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలన్నారు. అతివేగం ప్రమాదకరమని, జాతీయ రహదారిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఆటోకు ఖచ్చితంగా నంబర్ ప్లేట్ కలిగి ఉండాలని, మైనర్‌లకు వాహనాలు ఇవ్వవద్దని హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆటోడ్రైవర్లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్‌నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

చింతలపాలెం,మేజర్‌న్యూస్ః సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎన్.అంతిరెడ్డి కోరారు.బుధవారం సైబర్ క్రైమ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో సైబర్ నేరాలపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్‌ఫోన్లలో వచ్చే ఓటిపిలు, ఏపికె ఫైల్స్ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు,పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, జిల్లా నాయకులు మేకల కనకరావులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) ఆధ్వర్యంలో జాతీయ కమిటీ పిలుపు మేరకు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించాలని గత 43 రోజుల నుండి నిరాహార దీక్ష చేస్తున్న జగత్‌సింగ్ దలియావాల ఆరోగ్యం క్షీణిస్తున్నదని అతనికి ఏం జరిగిన కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలు నేటికి నెరవేర్చలేదన్నారు.నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకవచ్చేందుకు కేంద్రం ప్రయత్నం చేస్తుందని,దీనికి వ్యతిరే కంగా దేశవ్యాప్తంగా ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. రైతులకు మద్దతు ధర చట్టం అమలు అయ్యేంత వరకు పోరాడుతామన్నారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలను మద్దతు ధరతో కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య,చనగాని పెద్ద సాంబయ్య,పర్వతాలు,చామకూరి వెంకటయ్య, కారింగుల బ్రహ్మయ్య,చనగాని సూరయ్య, అరుణోదయ జిల్లా నాయకులు గండు నాగేశ్వరరావు,గండు మల్లయ్య పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో గ్రామంలో సిసి,లింకురోడ్లు వంటి  మౌలిక సదుపాయాల కల్పనకు మరింత కృషి చేస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దే శ్‌ముఖ్,మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్‌లు అన్నారు.బుధవారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో గల ముదిరాజ్ బజార్ నుండి దేవాలయం వరకు రూ.5లక్షలు చేపట్టిన సిసిరోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తున్నారని వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు యరగాని భిక్షం, గడ్డం నాగయ్య,వెంకన్న,యరగాని నరసింహారావు,సురభి గురవయ్య, యరగాని గోపి, వీరబాబు,మట్టపల్లి వీరబాబు,శేఖర్,రాగం లింగయ్య,సోమగాని నాగరాజు, యరగాని నాగరాజు పాల్గొన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మలిదశ తెలంగాణ  ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ మలిదశ సంఘం చైర్మన్ రాపోలు నవీన్‌కుమార్,బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. బుధవారం పట్టణంలో ప్రారంభమైన రెండవరోజు పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించి వారు మాట్లాడుతూ  గత శాసనసభ ఎన్నికల్లో సందర్భంగా కాంగ్రె స్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 250 గజాల స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు నెలకు రూ.25వేల ఫింఛన్ అందించాలని, రూ.10లక్షల వరకు వైద్య సహాయం అందించాలని వారు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి,సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 ఇండ్లలో 200 ఇండ్లు ఉద్యమకారులకు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఇంజమూరి రాజేష్, పెరుమాళ్ల సతీష్, తక్కెళ్ల నాగార్జున, చిలక బాబు, కొమ్రరాజు వెంకట్,రణపంగ సైదులు, ప్రవీణ్,రఫీ,పరికె భరత్,మహమ్మద్ హుస్సేన్,సారెడ్డి సుబ్బారెడ్డి,వల్లంకొండ హరిబాబు,షేక్ మీరా, జానీ,మామిడి అంజయ్య,పొలిశెట్టి రామయ్య, కనుకు జోసఫ్ పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**సూర్యాపేట (కలెక్టరేట్) :** సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాంబాబుతో కలిసి బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా దినపత్రికలు పాత్ర కీలకమన్నారు. గత 18 సంవత్సరాలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ప్రజా సమస్యలపై సూర్య దినపత్రిక విశేషమైన కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ ఇంచార్జి బూర వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ జర్నలిస్ట్ గుంటి శ్రీనివాస్, చివ్వెంల జర్నలిస్ట్ బొల్లికొండ సతీష్, పెన్‌పహాడ్ పాలకూరి రవి, రూరల్ జర్నలిస్ట్ దాసరి మల్లేష్‌లు ఉన్నారు.





**చివ్వెంల :** విలువలకు నిలువెత్తు ప్రతిరూపం సూర్య దినపత్రిక అని రూరల్ సిఐ రాజశేఖర్, చివ్వెంల ఎస్సై మహేశ్వర్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని చివ్వెంల పోలీసు స్టేషన్‌లో సూర్యదినపత్రిక 2025 క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశానిర్దేశం చేస్తుందన్నారు. సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని అన్నారు. ఎవరికి భయపడకుండా నిజాలను నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజానిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధి పత్రికలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో వాటి పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య డివిజన్ జర్నలిస్ట్ బూర వెంకటేశ్వర్లు, చివ్వెంల జర్నలిస్ట బొల్లికొండ సతీష్, సిబ్బంది ఏఎస్సై వెంకన్న, రైటర్ గోవర్ధన్, లింగయ్య, నర్సయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ :** సూర్య దినపత్రికకు సంబంధించిన 2025 క్యాలెండరును



బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఎమ్మెల్యే బాలునాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సూర్య దినపత్రిక ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. అనంతరం దేవరకొండ సూర్య రిపోర్టర్ బోయినీ చంద్రమౌళి ఎమ్మెల్యే బాలునాయకుని సన్మానించారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, మాజీ ఎంపీపీ పల్లా నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏకుల రాజారావు, దేవరకొండ సూర్య రిపోర్టర్ బోయినీ చంద్రమౌళి,నేరేడు గోమ్ము మండల్ సూర్య రిపోర్టర్ బెజవాడ శంకర్ గౌడ్, ఎరుకల అశోక్ గౌడ్, బత్తుల దినాకర్ ,పాపా నాయక్, మాజీ ఎంపిటిసి లాలూ నాయక్, మాజీ సర్పంచి రవి, మల్లారెడ్డి, పల్స దశరథ గౌడ్, వెంకటయ్య బయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా దేవరకొండ ఏఎస్పీగా వచ్చిన మౌనికను దేవరకొండ పట్టణంలోని ఏఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరము శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏకుల రాజారావు ఆయన వెంట నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఏ కుల సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని చంద్రమౌళి, బత్తుల దినాకర్, నాగటి హరీష్, బెజవాడ శంకర్ గౌడ్, నంది వెంకటయ్య, బయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.



**చింతపల్లి :** సూర్య పత్రిక ప్రజల పత్రిక అని, ప్రజల కోసం పోరాడే పత్రిక అని ప్రశాంతపురి తండా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ కిషన్ నాయక్ అన్నారు. బుధవారం 2025 నూతన సంవత్సరం సందర్భంగా సూర్య దినపత్రి కను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. ఎండి. నిజాముద్దీన్, అనంతుల మల్లేష్, రాజు, మల్లేష్, జంగయ్య, సూర్య రిపోర్టర్ పోల అశోక్, ఇస్లావత్ గోవర్ధన్ తదితరులు ఉన్నారు.









**హాలియా :** నల్గొండ జిల్లా కు చెందిన సూర్య దినపత్రిక 2025 సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం నాడు హాలియా సీఐ జనార్దన్ గౌడ్. ఎస్ఐ సతీష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ ఎస్ఐ మాట్లా డుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తుంది పత్రికా రంగమే అని అన్నారు. ప్రజా సమస్యలను వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంలో సూర్య దినపత్రిక ముందుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఐడి పార్టీ శ్రావణ్ కుమా ర్. హెడ్ కానిస్టేబుల్ యాదయ్య డాక్టర్ అచింతరావు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**భూదాన్‌పోచంపల్లి :** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఎప్పటికప్పుడు సూర్య దినపత్రికలో వార్తలు ప్రచురిస్తూ పాఠకుల ఆదరణ అభిమానాలు పొందుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారము భూదాన్ పోచంపల్లి మండల విలేకరి వంగూరి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సూర్య దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుక వెళ్లడమే కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళు ందన్నారు. సంచలన కథనాలు, సమాజాన్ని చైతన్య పరిచే కథనాలు ఎన్నో ప్రచురిస్తూ సూర్య నేటి దినపత్రిక ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తడక వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, డిసిసి ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, సీనియర్ జర్నలిస్టులు సోమవరపు లక్ష్మీనారాయణ, వనం ఉభయాకర్, కేమ విష్ణు,మాజీ ఆప్కో డైరెక్టర్ గర్దాసు బాలయ్య, రాష్ట్ర నాయకులు కర్నాటి ధనుంజయ, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, సీత దామోదర్ తదితరులు పాల్గొన్నారు.